సాక్షి
తిరుపతి
శుక్రవారం । 5 । ఏప్రిల్ । 2024



డ్రైవర్ల ముఖాముఖిలో సీఎం వైఎస్ జగన్, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి, టీటీడీ చైర్మన్ భూమన, ఎంపీ గురుమూర్తి తదితరులు



నాయుడుపేట సభకు తరలివచ్చిన జనవాహినిని ఉద్దేశించి ఉద్వేగంగా ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



సంక్షేమ పాలనతో సువర్ణాధ్యాయం లిఖించి.. రాజకీయాల్లో సరికొత్త ఒరవడి సృష్టించి.. పేదల అభ్యున్నతే లక్ష్యంగా నవరత్నాలతో నవశకానికి నాంది పలికి.. సకల జనులకు సమన్యాయం చేసి.. ఆరోగ్యశ్రీతో ప్రజలకు ఆయువు పోసి.. పల్లె ముంగిటకే వైద్యం తీసుకువచ్చి.. పేదబిడ్డల పెద్ద చదువులకు భరోసా కల్పించి.. రైతన్న చిరునవ్వుకు చిరునామాగా నిలిచి.. కపట 'కూటమి'కి సింహస్వప్నంగా నిలబడి.. పెత్తందార్లపై యుద్ధానికి 'సిద్ధం' అంటూ జైత్రయాత్రకు శ్రీకారం చుట్టిన మీ వెంట నడిచేందుకు 'మేమంతా సిద్ధం' అంటూ ప్రజానీకం జైకొట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్రకు నీరాజనం పట్టింది. అడుగడుగునా అన్నతో ఆత్మీయత పంచుకుంటూ హర్షాతిరేకాలను వ్యక్తం చేసింది.



అవ్వ ఆశీర్వాదం



విద్యార్థిని కృతజ్ఞతాభిమానం

నువ్వే కావాలి..
మళ్లీ నువ్వే రావాలి

- సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల నీరాజనం
- పెద్దసంఖ్యలో తరలివచ్చిన మహిళాలోకం
- అడుగడుగునా అపూర్వ స్వాగతం
- మండుటెండలోనూ రోడ్లకిరువైపులా బారులుతీరిన జనం
- ముఖ్యమంత్రి ఆత్మీయ పలకరింపుతో ఊరూరా వెల్లివిరిసిన ఆనందం

హద్దులు చెరిపేసిన అభిమానం

అమ్మ ఒడి, విద్యాదీవెనతో ఉన్నత చదువుకు బాటలు వేసిన సీఎం వైఎస్ జగన్‌తో సెల్ఫీ కోసం ఓ యువకుడు.. పెద్ద కొడుకులా నెలనెలా ఇంటికే పెన్షన్ పంపుతున్నాడని ఓ అవ్వ.. తన బిడ్డకు ఉద్యోగ అవకాశం కల్పించారని ఓ తల్లి.. సాగును సంబరం చేసినందుకు ఓ అన్నదాత.. వైఎస్సార్ ఆసరా, జగనన్న తోడు తదితర పథకాల ద్వారా ఆర్థికాభివృద్ధికి అవకాశం కల్పించినందుకు అక్కచెల్లెమ్మలు.. మండుటెండను సైతం లెక్కచేయకుండా.. పనులన్నీ వదిలిపెట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు, ఆత్మీయతను పంచుకునేందుకు బస్సు యాత్రకు ఎదురెళ్లారు. చెప్పులు తెగిపోయి అరికాళ్లు కాలుతున్నా.. జగనన్నా.. జగనన్నా అంటూ బస్సు వెంట పరుగులెత్తారు. వారిని గమనించిన సీఎం వైఎస్ జగన్ సైతం హోదాను పక్కన పెట్టి బస్సు దిగి వచ్చారు. ఎవరినీ నిరుత్సాహపరచకుండా అందరితో మమేకమయ్యారు. యోగక్షేమాలు విచారించారు.



వృద్ధురాలి వాత్సల్యం



తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థులు కిలివేటి సంజీవయ్య (సూళ్లూరుపేట), నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి (వెంకటగిరి), బియ్యపు మధుసూదన్‌రెడ్డి (శ్రీకాళహస్తి), మేరిగ మురళీధర్ (గూడూరు), భూమన అభినయ్‌రెడ్డి (తిరుపతి), నూకతోటి రాజేష్ (సత్యవేడు)ను గెలిపించాలని కోరుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

రేణిగుంట, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గురవరాజుపల్లె నుంచి శుక్రవారం ఉదయం అశేష జనవాహిని నడుమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు, అభిమానులకు సీఎం వైఎస్ జగన్ ఆత్మీయంగా అభివాదం చేశారు. అనంతరం వెదుళ్లచెరువు వద్ద ముస్లింలతో మమేకమయ్యారు. ఏర్పేడు మండలం ఇసుకతాగేలి వద్ద ఉపాధి కూలీలతో మాట్లాడి వారి బాగోగులను అరా తీశారు. సీతారాంపేట వద్ద కల్లుగీత కార్మికులతో ముచ్చటించారు. రైతు కూలీలతో మమేకమై వారు అందించిన వేరుశనగ కాయలను తిన్నారు. ఏర్పేడులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అపూర్వ స్వాగతం లభించింది. వేలాది మంది జనం జేజేలు పలుకుతూ పూలవర్షం కురిపించారు.మేర్లపాక దళితవాడ, కాపుగున్నేరి, మిట్టకండ్రిగ, శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ వద్ద రోడ్లకిరువైపులా జనం బారులు తీరి జయహో జగన్ అంటూ నినదించారు. ఏపీ సీడ్స్ కూడలి వద్ద ఆయన బస్సు పైకి వచ్చి ప్రజలకు అభివాదం చేశారు.చిన్నసింగమాలలో టిప్పర్, ఆటోడ్రైవర్లతో ముఖాముఖిలో పాల్గొన్నారు. చిల్లకూరు వద్ద కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. చావలి వద్ద మధ్యాహ్న భోజన విరామం తర్వాత నాయుడుపేట హైవే వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభాస్థలికి చేరుకున్నారు. అశేష జనసందోహాన్నుద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు.



ఆశీర్వదించండి.. అందగా ఉంటాం..

దిష్టి తీసిన హిజ్రాలు

నాయుడుపేట బహిరంగ సభ అనంతరం గూడూరుకు బయలుదేరిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి 50మంది హిజ్రాలు దిష్టితీశారు. మళ్లీ మీరే ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు.

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు..

నాయుడుపేట బహిరంగ సభ అనంతరం ముఖ్యమంత్రి బయలుదేరి గూడూరు నియోజకవర్గానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బూదనం టోల్‌ప్లాజా వద్ద పెద్దసంఖ్యలో మహిళలు, యువకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. గూడూరు బైపాస్ కూడలి వద్ద వేలాదిమంది ప్రజలు జేజేలు కొడుతూ ఘనంగా ఆహ్వానించారు. క్రేన్ సాయంతో పండ్లతో కూడిన గజమాలను వేశారు. బస్సు పైకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు అభివాదం చేస్తూ శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించారు.



జననేత కటౌట్లతో మహిళాలోకం



సెల్ఫీ తీసుకుంటూ విద్యార్థుల ఆనందం



మేమంతా సిద్ధం.. సెల్‌ఫోన్‌లో నిక్షిప్తం



శ్రీకాళహస్తిలోని ఏపీ సీడ్స్ కూడలి వద్ద జనసందోహం



గూడూరు బైపాస్‌లో పండ్ల మాలతో స్వాగతం



గూడూరు బైపాస్ కూడలిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానుల సంబరం



నాయుడుపేటలో ముఖ్యమంత్రికి జ్ఞాపిక బహూకరిస్తూ నేతల సంతోషం

క్లుప్తంగా

ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు విరాళం



టీటీడీ ఈఓ ధర్మారెడ్డికి డీడీ అందిస్తున్న సంస్థ ప్రతినిధి

తిరుపతి(అలిపిరి): భువనేశ్వర్‌కు చెందిన బల్బద్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందించింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర తిరుపతిలోని పరిపాలన భవనంలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డికి డీడీ అందించారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో 4 కంపార్ట్‌మెంట్లు నిండాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 61,087 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 22,530 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి కానుకల రూపంలో హుండీ ద్వారా రూ.4.34 కోట్ల ఆదాయం వచ్చింది. టైం స్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేని వారికి 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనమవుతోంది.

ఎల్ఎల్ఎమ్ ఫలితాల విడుదల

తిరుపతి సిటీ : ఎస్వీయూ పరిధిలో ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ఎల్ఎల్ఎమ్ నాలుగో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఆన్‌లైన్‌లో గురువారం విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ దామ్లా నాయక్ తెలిపారు. విద్యార్థులు ఫలితాల కోసం వర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

మద్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

కోట : అనుమతులు లేకుండా 12 ఫుల్ బాటిళ్ల మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను కోట క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. నిందితులు దాసరి సుకుమార్, కోటయ్యను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

గూడూరురూరల్ : మండలంలోని పోటుపాళెం కూడలి వద్ద చెన్నై- కోల్‌కత్తా జాతీయ రహదారిపై గురువారం లారీ ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. వివరాలు.. పోటుపాళెం గ్రామానికి చెందిన ఏడుకొండలు(30) వెల్డింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో పనుల నిమిత్తం గూడూరు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగింది. దీంతో ఏడుకొండలు అక్కడికక్కడే మరణించాడు. సమాచా రం అందుకున్న ఎస్ఐ మనోజ్‌కుమార్ ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని గూడూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎండల్లో ఏడి‘పింఛెన్’!

‘కష్టం తెలియకుండా పింఛన్ అందుకునే మాతో కన్నీళ్లు పెట్టించారు.. వలంటీర్ల చేతులమీదుగా ఒకటో తేదీన ఇంటి వద్దనే నగదు తీసుకునే మమ్మల్ని సచివాలయాలకు రప్పించారు.. వేకువనే డబ్బులు అందుకునే మాతో పడిగాపులు కాయించారు.. తీవ్రమైన ఎండల్లో మమ్మల్ని ఏడిపించారు.. కాటి కాళ్లు చాపుకున్న వయసులో మమ్మల్ని ఇబ్బంది పెట్టిన చంద్రబాబుకు మా ఉసురు తగులుంది.. రాబోయే ఎన్నికల్లో ప్రజా తిరస్కరణ ఎదురవుతుంది.. ఆయన అక్కసుకు మమ్మల్ని బలి పెట్టినందుకు తగిన శాస్తి తప్పక జరుగుతుంది’ అంటూ అవ్వాతాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

- పెన్షనర్లకు చంద్రగ్రహణం
- బాబు అక్కసుకు అవ్వాతాతలు బలి
- సచివాలయాల వద్ద తప్పని పడిగాపులు

ఓటుతో బుద్ధి చెబుతా



ఒకప్పుడు చంద్రబాబు పాలనలో మేము పడిన బాధలు అన్నీ ఇన్నీ కావు. ఇప్పుడు అధికారంలో లేకపోయినా మళ్లీ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. ఈ వయసులో సచివాలయానికి వెళ్లి పింఛన్ తీసుకోవాలంటే చాలా అవస్థగా ఉంది. ఈ ఎండలో చీర కొంగు పైన కప్పుకుని అక్కడ పడిగాపులు పడాలంటే నరకం కనిపించింది. మా ఊర్లో వీధి ప్రచారానికి వచ్చే టీడీపీ నాయకులను దీనిపై తప్పకుండా నిలదీస్తా. మా జగన్ మనవడు ముఖ్యమంత్రిగా వచ్చాక హాయిగా ఇంటి కాడనే పింఛన్ తీసుకుంటున్నాం. ఆ చంద్రబాబు మాకు వద్దనే వద్దు. ఆయనకు ఓటుతో బుద్ధి చెబుతా. కలకాలం జగన్‌బాబు పార్టీ ఉంటేనే మాకు మేలు జరుగుతుంది.

- బందిలి నాగమ్మ, గొల్లపాళెం, వాకాడు మండలం

ఉదయం నుంచి ఎదురుచూపులే; కావలి చెంగమ్మ వృద్ధురాలు; గొల్లపాళెం.



పింఛన్ కోసం సచివాలయం వద్ద గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎదురు చూస్తూనే ఉన్నా. నడవలేని స్థితిలో ఉన్నప్పటికీ పింఛన్ ఇవ్వడం ఆలస్యం చేశారు. సచివాలయంలో జనం ఎక్కువగా ఉండడం వల్ల నా వంతు వచ్చే సరికి దాదాపు 12 గంటలు పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఎప్పుడు పింఛన్ తీసుకుని ఇంటి పోవాల? ఎండకాలం బయట కాసేపు తాళలేకపోతున్నాం. అలాంటిది గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. దీనంతటికీ కారణమైన చంద్రబాబుకు మా ఉసురు తప్పకుండా తగులుతుంది. మమ్మల్ని కన్నీరు పెట్టించినందుకు ఆయన కూడా అనుభవిస్తారు.

- కావలి చెంగమ్మ, గొల్లపాళెం, వాకాడు మండలం

చంద్రబాబు వల్లే కష్టాలు



వలంటీరు నెలనెలా ఇంటికి వచ్చి పింఛన్ డబ్బులు ఇస్తా ఉండేవారు. ఆ చంద్రబాబుకు ఏం పోయేకాలమొచ్చిందో తెలియదు కానీ, వాళ్లని రానీయకుండా చేశాడు. దీంతో మా ఊరి నుంచి 20 కిలోమీటర్ల దూరంలోని వేణుంబాక సచివాలయానికి మండుటెండలో వెళ్లి పెన్షన్ తీసుకోవాల్సి వచ్చింది. మాలాంటి వృద్ధులను ఇంతగా అష్టకష్టాలు పెడుతున్న చంద్రబాబుకు ఓటమి తప్పదు. ఆయన వల్ల మాకన్నీ కష్టాలే.

- వేలూరు రమణమ్మ, తుంగమడుగు, దొరవారిసత్రం మండలం

మా శాపం తగులుతుంది



చిన్న వయసులోనే అంగవైకల్యం వచ్చింది. నడవడం చాలా కష్టం. ప్రతి నెలా మా వలంటీర్ ఇంటికే వచ్చి పింఛన్ ఇచ్చేది. ఈ నెల రాకపోవడంతో మందులు తెచ్చుకునేందుకు ఇబ్బందిగా ఉంది. పింఛన్ డబ్బులు కావాలంటే సచివాలయానికి రమ్మన్నారు. గ్రామంలో కనిపించిన వారందరినీ అడిగా నన్ను కాస్తా ఆ ఆఫీస్ వరకు తీసుకెళ్లమని. చివరకు చేసేది లేక వాకర్ సాయంతో సచివాలయానికి వెళ్లి పెన్షన్ డబ్బులు తీసుకున్నా. మాలాంటి వారిని ఇంతగా ఇబ్బంది పెట్టిన చంద్రబాబుకు పుట్టగతులు ఉండవు. మా శాపం కచ్చితంగా తగులుతుంది.

- కాకర్ల నాగరాజు, వాకాడు

ఫొటోగ్రఫీ..వీడియోగ్రఫీపై ఉచిత శిక్షణ

చంద్రగిరి :యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చంద్రగిరిలో ఏప్రిల్ 10వ తేదీ నుంచి 30 రోజుల పాటు పురుషులకు ఉచితంగా ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ పి. సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన తిరుపతి, చిత్తూరు జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 19 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన పురుషులు శిక్షణకు అర్హులన్నారు. కనీసం విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. శిక్షణ సమయంలో ట్రైనీస్‌కి ఉచిత భోజనం, రాను పోను ఒక్కసారి చార్జీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందిస్తామన్నారు. ఆసక్తిగలవారు ఆధార్, రేషన్‌కార్డు జెరాక్స్ కాపీలు, 4 పాసుపోర్టు సైజు ఫొటోలతో సంస్థకి వచ్చి వారి పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, 11-48 ద్వారకానగర్ (రాయల్ విక్టరీ స్కూల్ దగ్గర) కొత్తపేట, చంద్రగిరి. ఫోన్: 79896 80587, 94949 51289, 63017 17672 సంప్రదించాలని సూచించారు.

ముగిసిన విరించి 2కే 24

తిరుపతి సిటీ : శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రెండురోజులుగా నిర్వహిస్తున్న విరించి 2కే24 గురువారం ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో సుమారు 450మంది విద్యార్థినులు పలు పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు వీసీ భారతి, సంస్కృత వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ రజిని, ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ మల్లికార్జున మెమెంటోలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ ధ్యానచంద్ర

తిరుపతి అర్బన్ : సార్వత్రిక ఎన్నికలను సమష్టి కృషితో సమర్థవంతంగా నిర్వహించాలని ఇన్‌చార్జి కలెక్టర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎన్నికల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్‌కు సంబంధించి పీఓలు, ఏపీఓల పాత్ర కీలకమన్నారు. అధికారులు టీమ్ వర్క్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు సంబంధించి హ్యాండ్ బుక్ మేరకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ నెల 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత నామినేషన్లకు చేపట్టాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. నామినేషన్ వివరాలను పంచాయతీలతోపాటు గ్రామ,వార్డు సచివాలయాలు,ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రచురించాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్స్, ఈవీఎంలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. 12వ తేదీన ఈవీఎం ర్యాండమైజేషన్ ఉంటుందని, స్ట్రాంగ్ రూమ్ వద్ద ఈవీఎం భద్రపరచు ప్రాంతంలో తగినంత బందోబస్తు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నియోజకవర్గస్థాయిలో త్వరలో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని వెల్లడించారు. సమావేశంలో స్మార్ట్ సిటీ జీఎం చంద్రమౌళి, డీఆర్‌ఓ పెంచల కిషోర్, ఈఆర్‌ఓలు అదితీసింగ్, కిరణ్ కుమార్, నిషాంత్‌రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

వైభవంగా మెట్లోత్సవం



సంకీర్తనలు ఆలపిస్తూ సప్తగిరులను అధిరోహిస్తున్న అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్, అన్నమయ్య వంశీయులు, భజన మండళ్ల సభ్యులు

తిరుపతి కల్చరల్ : తాళ్లపాక అన్నమయ్య 521వ వర్ధంతిని పురస్కరించుకుని టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద గురువారం వైభవంగా మెట్లోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఆకెళ్ల విభీషణశర్మ మాట్లాడుతూ ధర్మమార్గంలో నడుస్తూ జీవితంలో ఒక్కో మెట్టును అధిరోహిస్తూ భగవంతుడిని చేరుకోవడమే మెట్లోత్సవం అంతరార్థమని వెల్లడించారు.పూర్వం నుంచి ఎందరో మహనీయు లు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచివెళ్లి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక నుంచి విచ్చేసిన సుమారు 2వేల మందికిపైగా భజన మండళ్ల సభ్యులు, ప్రముఖ సంగీత కళాకారులు భజనల చేసుకుంటూ సప్తగిరులను అధిరోహించి స్వామి వారిని దర్శించుకుంటారని వివరించారు. ఈ క్రమంలో శుక్రవా రం సాయంత్రం తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో సప్తగిరి సంకీర్తనల గోష్ఠిగానం ఉంటుందని తెలిపారు. ఈ మేరకు అలిపిరి పాదాల మండపం వద్ద అన్నమాచార్య వంశీయులు ముందుగా మెట్ల పూజ నిర్వహించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనల గోష్ఠిగానం చేపట్టారు. కార్యక్రమంలో శ్రీగోవిందరాజస్వామి ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక హరినారాయణాచార్యులు పాల్గొన్నారు.

మంచి ఆలోచనలతో గొప్ప ఫలితాలు



భూమిపూజ చేస్తున్న స్వామి మిత్రానంద.

సత్యవేడు : మంచి ఆలోచనలతో శ్రద్ధగా పనిచేస్తే గొప్ప ఫలితాలు సాధించవచ్చని చెన్నై చిన్మయ మిషన్ ఆధ్యాత్మిక గురువు స్వామీ మిత్రానంద తెలిపారు. గురువారం ఆయన శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, కార్పొరేట్ సామాజిక బాధ్యతగా చేపట్టిన కార్యక్రమాలు, ఈ ప్రాంత అభివృద్ధిపై వాటి సానుకూల ప్రభావాన్ని వివరించారు. అనంతరం పరిశ్రమల సీఈఓల సమావేశంలో స్వామి మిత్రా నంద మాట్లాడుతూ పదేళ్ల క్రితం శ్రీసిటీలో తన పర్యటనను గుర్తు చేసుకున్నారు. శ్రీసిటీ పురోగతి, ఆర్థికంగా ఈప్రాంతంలో వచ్చిన అనూహ్య మార్పులను ప్రశంసించారు. విజయ సాధనకు ఆత్మావలోకనం, సంతృప్తి, ఆనందం కీలకాంశాలుగా అభివర్ణించారు. శ్రీసిటీ ఆర్థిక కార్యకలాపాలు , ఆధ్యాత్మిక , సాహితీ కార్యక్రమాలను పరిశీలిస్తే ఇది లక్ష్మీనారాయణ నిలయంగా వర్ధిల్లుతోందని వెల్లడించారు. అనంతరం స్వామి మిత్రానంద స్థానిక చిన్మయ విద్యాలయంలో అదనపు భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో చిన్మయ మిషన్ ట్రస్టీ ఓవీ నంబియార్, విద్యా సంచాలకుడు సత్యమూర్తి, కరస్పాండెంట్లు ఉమా కల్యాణం, గీతామీనన్ పాల్గొన్నారు.

87.92 శాతం ఫింఛన్ల పంపిణీ

- ఇప్పటి వరకు ముగ్గురు వృద్ధుల మృతి
- చంద్రబాబుపై మండిపడుతున్న పెన్షనర్లు

తిరుపతి అర్బన్ : జిల్లాలో శుక్రవారం నాటికి 87శాతం సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. మొత్తం 2,71,477 మందికి గాను 2,38,682 మందికి రూ.72,43,66,000 అందజేశారు. మరో రెండు రోజుల్లో వందశాతం పూర్తి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం పింఛన్ కోసం వచ్చి ఎండల కారణంగా ఇద్దరు మృతి చెందిన నేపథ్యంలో సచివాలయాల వద్ద షామియానాలను ఏర్పాటు చేశారు. అయినప్పటికి వృద్ధులు వేచి ఉండలేక ఇక్కట్లు పడుతున్నారు. వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నప్పుడు ఎంతో ప్రశాంతంగా ఉండేదని అభిప్రాయ పడుతున్నారు. వలంటీర్లను రానీయకుండా అడ్డుకున్న చంద్రబాబుపై మండిపడుతున్నారు. వేసవి నేపథ్యంలో క్యూలో నిలబడలేక గురువారం నారాయణవనం మండలం ఏరికం బొట్టు గ్రామం దళితవాడకు చెందిన అప్ప స్వామి ప్రాణాలు కోల్పోయారు. దీంతో పింఛన్ కోసం మరణించిన వారి సంఖ్య మూడుకు చేరింది.

తిరుపతి కలెక్టర్‌గా ప్రవీణ్‌కుమార్



తిరుపతి అర్బన్ : తిరుపతి జిల్లా కలెక్టర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్‌కుమార్ నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.2006 బ్యాచ్‌కి చెందిన ప్రవీణ్‌కుమార్ వివిధ జిల్లాల్లో పలు హోదాల్లో పనిచేశారు. ఉత్తమ సేవలకు మూడు పర్యాయాలు పురస్కారాలు పొందారు. ప్రస్తుతం ఏపీఐఐసీ ఎండీగా పనిచేస్తూ కలెక్టర్‌గా తిరుపతి బదిలీ అయ్యారు. త్వరలోనే ఇక్కడ బాధ్యతలు స్వీకరించనున్నారు.

పెన్షన్ కోసం వెళుతూ వృద్ధుడి మృతి



వెంకటరాజు (ఫైల్)

ఏర్పేడు : మండలంలోని సదాశివపురం గ్రామానికి చెందిన వెంకటరాజు (75) పింఛన్ తీసుకునేందుకు గురువారం సచివాలయానికి వెళుతూ ఎండ తీవ్రత కారణంగా కింద పడ్డాడు. దీంతో ముఖంపై తీవ్రమైన గాయాలు కావడంతో కుటుంబీకులు వెంటనే కందాడులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. ఇంటికి తీసుకెళ్లగా కాసేపటికే వెంకటరాజు మరణించాడు. ఈ చంద్రబాబుదే అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముసలివాళ్లను ఇన్ని ఇబ్బందులకు గురిచేసినందుకు ఫలితం అనుభవిస్తాడని మండిపడుతున్నారు.

నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రభంజనం



ఉత్తమ ప్రతిభతో సీట్లు సాధించిన విద్యార్థులు

- ఎంపికైన 39 మంది విశ్వం విద్యార్థులు

తిరుపతి కల్చరల్: జాతీయ స్థాయిలో 2024-25 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో విశ్వం విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో ప్రభంజనం సృష్టించినట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశ్వం విద్యాసంస్థల అధినేత ఎస్.విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ ఫలితాల్లో పి.గంగా జైదీప్‌రెడ్డి, లాస్య, ఎస్.లిఖిత, పి.ఉదయశ్రీ, జి.లక్ష్మి, ఎన్.కేతన్ భాస్కర్, ఎస్.జ్యోత్స్న, ఏ.గౌతం కుమార్, హేమంత్, కేథన్ తదితరులతో పాటు 39మంది విశ్వం విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో నవోదయ పాఠశాలల్లో సీట్లు సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విశ్వం విద్యాసంస్థల అధినేత ఎస్.విశ్వనాథ్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎస్.విశ్వచందన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఎస్.తులసీ విశ్వనాథ్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్.విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గత 34 ఏళ్లుగా జాతీయ స్థాయిలో జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు, ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాధిస్తున్నట్లు తెలిపారు.

24.74లక్షల నగదు పట్టివేత



సీజ్ చేసిన నగదును చూపుతున్న సీఐ జయనాయక్

తిరుపతి క్రైమ్ : తిరుపతి నగరంలోని చిన్న బజారు వీధిలో గురువారం వెస్ట్ పోలీసులు, ఎలక్షన్ స్క్వాడ్ అధికారులు సరైన పత్రాలు లేని రూ.24.74లక్షల నగదు సీజ్ చేశారు. సీఐ జయనాయక్ మాట్లాడుతూ భారీగా నగదు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. బంగారు వ్యాపారి మోహన్‌రెడ్డి అనే వ్యక్తి వద్ద నుంచి ఎలాంటి రశీదులు లేని నగదును స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఐటీ అధికారుల సూచన మేరకు నగదును ట్రెజరీలో డిపాజిట్ చేసినట్లు చెప్పారు. పట్టుబడిన నగదును సరైన ఆధారాలు చూపించి కోర్టు ద్వారా తీసుకోవాలని మోహన్‌రెడ్డికి తెలిపినట్లు వివరించారు.

పకడ్బందీగా నివేదికలు

తిరుపతి అర్బన్: ఎన్నికలకు సంబంధించి పకడ్బందీగా నివేదికలు ఇవ్వాలని ఇన్‌చార్జి కలెక్టర్ ధ్యానచంద్ర తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎస్ఎంఎస్ సీజర్ వివరాలు నగదు, లిక్కర్, డ్రగ్స్ తదితర అంశాలకు సంబంధించి సమన్వయంతో నివేదికలు ఇవ్వాలని కోరారు. సీజ్ చేసిన నగదుకు సరైన ధ్రువపత్రాలు ఉంటే తిరిగి ఇచ్చేందుకు త్రీమెన్ కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. సమావేశంలో నోడల్ అధికారులు చరణ్ రుద్రరాజు, చెన్నయ్య, గీతారాణి పాల్గొన్నారు.

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



సుగంధ ద్రవ్యాలను ఊరేగింపుగా తీసుకు వస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

తిరుపతి కల్చరల్ : శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో ఈనెల 9వ తేదీ ఉగాదిని పండుగను పురస్కరించుకొని గురువారం ఉదయం ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. అందులో భాగంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్ర నామార్చన చేపట్టారు. అనంతరం గోవిందరాజ స్వామివారి సన్నిధి, పార్థసారథిస్వామివారి సన్నిధి, ఆండాళ్ అమ్మవారు, కల్యాణ వేంకటేశ్వరస్వామి , శ్రీపుండరీకవల్లి ఆలయ ప్రాంగణం, గోడలు, పై కప్పు, పూజా సామాగ్రి తదితర వస్తువులను పవిత్రజలాలతో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలతో ఆలయం అంతటా ప్రోక్షణం చేసి, భక్తులను స్వామివారి సర్వదర్శనానికి అనుమతించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ పాల్గొన్నారు.

కనుపూరు జాతరకు పోటెత్తిన భక్తులు



గ్రామోత్సవంలో అమ్మవారి ఆలయం వద్ద పూజలు



ఆలయంలో ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి దంపతులు

చిల్లకూరు : మండలంలోని తూర్పుకనుపూరులో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో మూడో రోజు గురువారం జాతరకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా అమ్మవారి వెండి చీర అలంకరించి పూలంగి సేవ నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పొంగళ్లు పొంగించారు. ఆలయం ఎదుట ఒరపడి మొక్కులు చెల్లించారు. విశేషాలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి దంపతులు, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు కొడవలూరు ధనుంజయరెడ్డి సేవించుకున్నారు. బల్లి కల్యాణ్ దంపతులు అమ్మవారికి సారె సమర్పించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ అధికారం చేపట్టాలని కోరారు. జాతర సందర్భంగా యార, గురునాథస్వామి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పోలేరమ్మకు ఊంజల్ సేవ జరిపించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

Real Estate

PLOTS FOR SALE
తిరుపతి, అన్నమయ్య సర్కిల్ నుండి 6 K.Mలో CPR & విష్ణు ప్రియా విల్లాస్, ఆర్ఆర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, శ్రీ చైతన్య కాలేజీస్ దాటగానే C.రామాపురం వద్ద 100 Feet మెయిన్ రోడ్‌కు, జైన్ టెంపుల్ ప్రక్కన, శ్రీ పద్మావతి రీలాక్సేషన్ గార్డెన్స్ Phase 1 నందు, అపార్ట్‌మెంట్, విల్లాస్, ఇల్లు కట్టుకునే Tuda అప్రూవ్డ్ లేఅవుట్ వెనుక మా Phase 2 నూతన వెంచర్ త్వరలో ప్రారంభం. Plots రిజర్వేషన్స్ జరుగుచున్నవి.7386143336.

IIT తిరుపతి ఏర్పేడు వెంకటగిరి నేషనల్ హైవేకి దగ్గర TTD ఉద్యోగుల ఇల్లు స్థలాల ప్రక్కన అయోధ్య టౌన్‌షిప్ నందు ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. డైరెక్ట్ ఓనర్. 9502774175, 7995992114.

Wanted

తిరుపతిలో Marketing Fieldనందు అనుభవం ఉన్న Candidates కావలెను. మంచి జీతముతో పాటు Incentive Offer కలదు. సంప్ర: 9399936767, 9247120287.

Wanted Experienced Persons to work at our Tirupati Office as a HR Manager. Attractive Salary. Max Detective and Guarding Services Pvt. Ltd. ✆ 9885026384, 7799927621.

స్పాట్ జాయినింగ్, తిరుపతి, Vjd, Hyd. రైల్వేస్ నందు కాంట్రాక్ట్ ద్వారా SSC, ITI వాళ్లకు జాబ్స్ కలవు. జీ: 18,000-21,000, భోజనం & వసతి సౌకర్యం కలదు. 82979 22999.

తిరుపతిలో ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం గల కిచెన్ సూపర్‌వైజర్స్ (15K to 18K), కెప్టెన్స్ (15K to 16K), స్టీవార్డ్స్ (11K to 12K)కావలెను.7794955995, 9963918208.

సెక్యూరిటీ గార్డ్స్ 12,000, సూపర్‌వైజర్ 15,000 రేణిగుంట సమీపంలో & రైల్వే కోడూర్ (రూం+భోజనం ఫ్రీ)లో పనిచేయుటకు కావలెను. 7396016024, 9989139239.

ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500 rs. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 9502615217, 9059663584

Wanted Bank Field Verification Executives : Gudur, Naidupeta, Tada. For more Details Contact: 72888 03402, 79818 01911.

సెక్యూరిటీగార్డ్స్ ASO రేణిగుంటలో పని చేయుటకు కావలెను. 12 గంటల డ్యూటీ. 45 సం. లోపు వయసు ఉండాలి. మగవారు మాత్రమే. 72880 04466, 95811 45847.

మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుటవారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520,89197 39894.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి వ్యవహరించాలి. మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వాణిజ్యపరమైన ప్రకటనకు రూ. 375/- | ప్రతి ప్రకటనపై అదనపు లైనుకు రూ.:90/- G.S.T 5% అదనం
CONTACT : 9440166091, 9951602970

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
Receptionist &Gym Trainer's
79893 36630
83338 51296

WANTED
WANTED FACULTY
Part Time
JAVA, Phython, Tally, Photoshop, Marketing Executive (M)
Bike Must
CONTACT
88855 00054

NARAYANA GROUP OF SCHOOLS
WALK-IN INTERVIEW | For the Following Positions
PRINCIPAL: P.G. with B.Ed., min. 5 yrs. of exp. in CBSE or State Board Schools
VICE - PRINCIPAL: P.G./Graduate with B.Ed., min. 3 yrs. of exp. in Teaching cum Administration
ACADEMIC DEAN: Maths, Physics, Chemistry, Biology PG/Graduate, B.Ed. with Min. 2+ years of experience in Teaching cum Administration
HIGH SCHOOL TEACHERS: Maths, Biology, Physics, Chemistry, English, Telugu, Hindi & Social Studies PG/Graduate, B.Ed. with Min. 2+ years of experience
PRIMARY TEACHERS (Female): P.G. / Graduate, B.Ed. / D.Ed., with min. 2+ years of experience
PRE-PRIMARY TEACHERS (Female): Graduate with Dip., in ECCE/NTT MTT/PPTT/D.Ed with 1+ yrs. of exp.
CO-ORDINATORS (HSC/PRIMARY/PP) - PG/Graduate, B.Ed. Willing to travel, having 2+ yrs. of exp. in Teaching cum Administration. High School: Maths, Chemistry, Physics, Biology. Primary: Maths, English, Social, Science. Pre-Primary: Relevant experience.
SOFT SKILLS TRAINER: P.G. / Graduate in English with relevant experience
ACTIVITY TEACHERS: Computer, Yoga, Karate, Dance, Music, Art & Craft, PET, Calligraphy 1+ years of experience in Teaching
Librarian, DTP Operators, Wardens, Receptionist, Board Clerk with minimum 2 years of relevant experience
SALARY NEGOTIABLE
INTERVIEW PROCESS: WRITTEN TEST, DEMO CLASS, VIVA.
Walk-in Interview on 6th & 7th April 2024
13th & 14th April 2024 From 9:30 a.m. to 5:30 p.m.
or mail your resume to: apschools.careers@narayanagroup.com
AREAS: TIRUPATI TOWN, SRIKALAHASTI, NAGARI & PUTTUR
INTERVIEW LOCATION:
TIRUPATI: NARAYANA E.M. SCHOOL, D.No.19-99-M2, New Indira Nagar, Near Lakshmipuram Circle, SGS College Road, Tirupati, Chittoor-517501.
Walk-in with Original Certificates
Ph: 8179880214, 8179881174, 8790220700
AREAS: PUNGANUR, PALAMANER, KUPPAM, V.KOTA, CHITTOOR
INTERVIEW LOCATION:
CHITTOOR: NARAYANA E.M. SCHOOL, C.B. Road, Greamspet, Chittoor-517002.
Walk-in with Original Certificates
Ph: 9618920389, 8179011656, 8179880893
SCAN TO APPLY